ఈనాడు
epaper.eenadu.net



అమీర్‌పేట మెట్రో స్టేషన్ ప్లాట్‌ఫాంపై..

# ఆదుకున్న మెట్రో

ఈనాడు, హైదరాబాద్: ఆర్టీసీ సమ్మె ప్రభావంతో ప్రయాణికులు మెట్రోను ఆశ్రయించారు. దీంతో ఉదయం నుంచి రాత్రి వరకు మెట్రో కాస్త రద్దీగా మారింది. బుధవారం ప్రయాణికుల సంఖ్య రోజువారీ కంటే 50వేల వరకు పెరిగింది. రద్దీని దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ మెట్రోరైలు సంస్థ, ఎల్అండ్‌టీతో సంప్రదింపులు జరిపి రైళ్ల సర్వీసుల ఫ్రీక్వెన్సీని పెంచాలని నిర్ణయించింది. బుధవారం 56 రైళ్లను నిరంతరం నడిపారు. అవసరమైతే రాత్రి 11 గంటల తర్వాత సర్వీసును పొడిగించే అవకాశం ఉందని హెచ్ఎంఆర్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు. ● మియాపూర్-ఎల్బీనగర్ కారిడార్‌లో 4 నిమిషాల 20 సెకన్ల నిడివితో, నాగోల్-రాయదుర్గం కారిడార్‌లో 3 నిమిషాల 40 సెకన్ల నిడివితో మెట్రోరైళ్లు నడిచాయి. వేళలతో సంబంధం లేకుండా అన్ని రైళ్లను నిరంతరం నడిపారు.

Date : 23/04/2026 EditionName : GREATER HYDERABAD PageNo :